# 5కె రన్ లో పాల్గొన్న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక మంత్రి




**సి కె న్యూస్ ప్రతినిధి** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక మంత్రి అబ్దుల్లా బిన్ టౌక్ అల్ మార్రీ అధికారిక పర్యటన నిమిత్తం హైదరాబాద్‌కు విచ్చేసారు. తెలంగాణ క్రీడా శాఖ దుర్గం చెరువు వద్ద పార్కు ఏర్పాటు చేసిన జరిగిన 5కె పరుగులో తెలంగాణ క్రీడా సంస్థ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్‌ను ఆతిథ్యానికి ప్రసిద్ధిగాంచిన నగరంగా అభివర్ణించారు. తెలంగాణ క్రీడా శాఖ రాష్ట్రంలో వివిధ క్రీడా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రీడా సంస్థ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సోని బాలాదేవి, ఐఎఫ్ఎస్, పారాలింపియన్ దీప్తి జీవన్ జీ,ఆసియా అథ్లెటిక్స్ స్వర్ణ పతక విజేత నందినీ అగసరా మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్.



**సికె న్యూస్ ప్రతినిధి** బూర్గంపాడు మండలంలోని మొరంపల్లి బంజర మీసేవ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వరరావు మరియు టీజీటీఎస్ డిస్టిక్ మేనేజర్ తో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇతనికి లో భాగంగా మీ సేవ కేంద్రంలో ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతున్నాయా? సిబ్బంది పనితీరు, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులపై ఎలా స్పందిస్తున్నారు మరియు సమయపాలన పాటిస్తున్నారా లేదా అన్న విషయాలను పరిశీలించారు. మీసేవ కేంద్రంలో ఉన్న రికార్డులను, ఫైలింగ్ విధానాలను ఈ సందర్భంగా తనకే చేశారు. అదేవిధంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త సేవలపై మీసేవ సిబ్బంది నీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో నిత్యం ముడిపడి ఉన్న మీ సేవ కేంద్రాలు ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. దీనిలో భాగంగా ప్రజలకు వేగవంతమైన సేవలు, సౌకర్యాలు కల్పించాలన్నారు. మీసేవ కేంద్రాలలో నిర్వాహకులు అదనంగా రుసుము వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి యూఎస్పిసి డిమాండ్..



**సికె న్యూస్ ప్రతినిధి కూసుమంచి** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల తక్షణ పరిష్కారం కోసం దశలవారి పోరాటాల్లో భాగంగా కూసుమంచి మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పిసి) ఆధ్వర్యంలో గౌరవ తాసిల్దార్ కి మెమోరాండం సమర్పించడం జరిగింది.విద్యా, ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని జీఓ నం 25 ను సవరించాలని 60 మంది విద్యార్థులు దాటితేనే ముగ్గురు ఉపాధ్యాయులు అన్న నిబంధనను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు వెంటనే నిర్వహించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, రిటైర్ అయిన ఉపాధ్యాయుల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న డి ఏ లను సత్వరమే విడుదల చేయాలని పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని జీవో నెంబర్ 317 కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు స్థానికత ఇవ్వాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తదితర 30 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ ద్వారా గౌరవనీయ ముఖ్యమంత్రికి అందజేయడం జరిగింది.

## ఢిల్లీ కేంద్రంగా ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం...

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్**



**సికె న్యూస్ ప్రతినిధి** తెలంగాణ రాష్ట్రంలో విద్యా, ఉద్యోగ , రాజకీయ రంగాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిన బీసీ బిల్లు ఆమోదనికి కేంద్ర ప్రభుత్వం సహకరించి బీసీలకు న్యాయం చేయవలసిందిగా గురువారం నాడు ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణంలో శ్రీనివాస్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గౌరవ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ను కలుసుకొని బీసీ బిల్లు పై కేంద్ర ప్రభుత్వ నిర్ణయం సానుకులంగా , త్వరగా వచ్చేలా కృషి చేయాలని కోరారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ బిల్లు పై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం విరుద్ధంగా కాని ఉంటే ఢిల్లీ కేంద్రంగా వందల మందితో ఆమరణ నిరాహార దీక్షకు దిగనున్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ హెచ్చరిక జారీ చేశారు . ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదేపల్లి కృష్ణమాచారి , కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జాతీయ ప్రధాన కార్యదర్శి తేళ్ళ రమేష్ , ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య , ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి కేతానబోయిన నాగేశ్వరరావు తో పాటు వివిధ రాష్ట్ర ల బీసీ ముఖ్య నాయకులు ఉన్నారు .

## అంగరంగ వైభవంగా ఫలహారపు బండి ఊరేగింపు

**హాజరయున సినీ నటుడు సుమన్, జయలలిత**



**సికె న్యూస్ ప్రతినిధి** పాతబస్తీ గొల్లకిడికిలోని శ్రీబంగారు మైసమ్మ దేవాలయంలో 18 వ వార్షిక బోనాల ఉత్సావాలలో భాగంగా అమ్మవారి ఘటం, ఫలహారపు బండి ఊరేగింపు ఆలయ పుర వీధుల గుండా అంగరంగ వైభవంగా సాగింది. ఈ సందర్భంగా సినీ నటుడు సుమన్, సినీ ఆర్టిస్ట్ జయలలితలు అమ్మవారి ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఫలహారపు బండి ఊరేగింపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పుస్తె శ్రీకాంత్, శ్రీబంగారు మైసమ్మ దేవాలయం చైర్మన్ గుడ్ల శ్రీను, సలహా దారులు ఎస్. శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులను అభినందించిన నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి



**సికె న్యూస్ ప్రతినిధి** హైదరాబాద్ లోని స్థానిక తాజ్ కృష్ణ హెూటల్ లో ఖమ్మం నగరానికి చెందిన తిగుళ్ల వెంకట రమణ నూతన సొసైటీ అధ్యక్షులు మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా నియమితులైన డేర్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ ని శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ పౌండర్ అండ్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో సంఘాలను, సేవా కార్యక్రమాలను బలోపేతం చేసి కుమ్మరులందరూ ఆర్థికంగా ఎదగటానికి తగిన తోడ్పాటున అందించాలని సూచించారు. స్థానిక బంజారాహిల్స్ లోని తాజ్ కృష్ణ హెూటల్లో మర్యాదపూర్వకంగా కలుసుకొని భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగుల రాధాకృష్ణ నూతన సొసైటీ కార్యదర్శి డా.ఇలాసాగరపు ప్రసాద్ కుల శ్రేయోభిలాషి మిత్రులు మారుపాక యాకన్న పాల్గొని కులస్తుల ఐక్యత కొరకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్న నడిగొండ నరేష్ ప్రజాపతిని అభినందించారు.

## రేణుక చౌదరి క్యాంప్ కార్యాలయంలో లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**సికె న్యూస్ ప్రతినిధి మధిర** మాజీ కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరి ముఖ్య అనుచరుడు జవ్వాజి ఆనందరావు నాయకత్వంలో 1,57,500 రూపాయల 3 చెక్కులు పంపిణీ మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి సహకారంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సిఫారసుతో చెక్కుల మంజూరు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని (చెక్కులు) పంపిణి చేసిన కాంగ్రెస్ నాయకులు జవ్వాజి ఆనందరావు అండ్ మిత్ర బృందం.ప్రజా ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆసరాగా నిలుస్తోందని జవ్వాజి ఆనందరావు అన్నారు. రేణుక చౌదరి క్యాంప్ కార్యాలయంలో రూ. 1,57,500 విలువైన 3 చెక్కులను లబ్ధిదారులకు 1) ఇల్లూరు కొండలు పెద్ద వెంకటేశ్వర్లు-రూ 37,500/- 2) జిలుగుమాడు కోట ప్రియాంక-రూ 60,000/- 3)వంగవీడు శ్రీహరి-రూ 60,000/- లకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి, మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరికి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు కి కృతజ్ఞతలు తెలిపినారు ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు, మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దోర్నాల వెంకట రవి, మండల నాయకులు ఆవుల గురుబ్రహ్మం, జల్లేపల్లి ప్రసాద్,భాద సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.